ChimataMusic.com

# సీతాలు సింగారం.. మాలచ్చి బంగారం!!

**చిత్రం: సీతామాలక్ష్మి (1978)**

**పాడినవారు:** P సుశీల, S P బాలు

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం:** K V మహదేవన్

---

**పల్లవి:**

సీతాలు సింగారం.. మాలచ్చి బంగారం

సీతామాలచ్చిమంటే.. శ్రీలచ్చిమవతారం!!

సీతాలు సింగారం.. మాలచ్చి బంగారం

సీతామాలచ్చిమంటే.. శ్రీలచ్చిమవతారం!!

మనసున్న మందారం.. మనిషంత బంగారం

బంగారు కొండయంటే.. భగవంతుడవతారం!!

మనసున్న మందారం.. మనిషంత బంగారం

బంగారు కొండయంటే.. భగవంతుడవతారం!!

సీతాలు సింగారం..

**చరణం 1:**

కూసంత నవ్విందంటే పున్నమి కావాలా..

ఐతే నవ్వనులే!!

కాసంత చూసిందంటే కడలే పొంగాలా..

ఇక చూడనులే!!

కూసంత నవ్విందంటే పున్నమి కావాలా..

కాసంత చూసిందంటే కడలే పొంగాలా..

ఎండి తెర మీద పుత్తడిబొమ్మ ఎలగాల, ఎదగాల..

ఆ ఎదుగు బొదుగు ఎలుగు కన్నుల ఎన్నెల కాయాలా!!

నువ్వు అంటుంటే.. నే వింటుంటే..

నూరేళ్ళు నిండాలా!!

సీతాలు సింగారం.. మాలచ్చి బంగారం

బంగారు కొండయంటే.. భగవంతుడవతారం!!

మనసున్న మందారం..

## చరణం 2:

లలాల్లలా లాలాల లాలలా..

లలాలలలాల

లలాలలా లాలాల లాలలా..

దాగుడుమూతలు ఆడావంటే దగ్గరకే రాను..

ఐతే నేనే వస్తాలే!!

చక్కలిగింతలు పెట్టావంటే చుక్కై పోతాను..

ఎగిరొస్తాలే!!

దాగుడుమూతలు ఆడావంటే దగ్గరకే రానూ..

చక్కలిగింతలు పెట్టావంటే చుక్కై పోతాను..

గుండె గుడిలోన దివ్వెవు నువ్వై వెలిగి, వెలిగించాల..

ఈ వెలుగుకు నీడై బ్రతుకున తోడై ఉండిపోవాలా!!

నువ్వు అంటుంటే.. నే వింటుంటే..

వెయ్యేళ్ళు బతకాలా!!

సీతాలు సింగారం.. మాలచ్చి బంగారం

బంగారు కొండయంటే.. భగవంతుడవతారం!!

లాలాల లాలాలా.. లాలాల లాలాలా..